
**కథ**

ఈ ప్రప చమే ఓ నాటకరంగం. ఇందులో మనుష్యు లందరూ నటు అని షేక్స్‌పియర్ మహానుభావుడు ఏ క్షణాన అన్నాడో కానీ అది అక్షరాలా నిజం. ఆయన రోజుల్లో మనుషులందరూ నటులవు కాదో కానీ, ఈరోజుల్లో అందరూ నటులే. నో ఎక్స్‌ప్షన్స్.



# జీవితమంటే...

మనుషులు ఎంత సహజంగా నటిస్తు రంటే... తాము నటిస్తున్నామన్నది మర్చిపోయి మరీ అతి సహజంగా నటిస్తున్నారు.

అత్తగారి దగ్గర కోడలు, భార్య దగ్గర భర్త, బాస్ దగ్గర సబార్డినేట్స్...

మనస్సులో ఒకటి.. పైకి ఒకటి...

మనస్సులో 'ఛీ..ఛీ' అనుకుం టున్నా బయటికి మాత్రం ఎందుకు గొడవ అని మొహానికి నాగ రికత ముసుగు వేసుకుని నవ్వుతూ, రాని నవ్వుని బలవం తాన మొహం మీద పులుముకుని బతి కేస్తున్నారు. రాజకీయాల్లో ఇది 'డిప్ల మసీ' అయితే నిత్య జీవితంలో ఇది అవసరం.

పదిమంది గాడిద అంటున్నది గుర్రం అయినా అది గాడిద కాదు గుర్రం అని ఖచ్చితంగా తెలిసినా పైకి మాత్రం అవును గాడిదే అంటు న్నారు. 'నలుగురూ నడిచే దార్లో నడ వాలి' అన్న సూత్రం ఒంట పట్టిం చుకున్న నరులు. 'నలుగురితో నారాయణా' అంటేనేగా ఆ తర్వాత అవసరానికి ఆ నలుగురూ పలుకు రు.

సుమతి మంచం మీద పడుకుని సీలింగ్ ఫ్యాన్ వైపోసారి, కిటికీల వైపోసారి మార్చి ార్చి చూస్తోంది.

ఇంకా ఎన్నాళ్ళు జీవించాలో (నటిం లో) ఈ నాలుగు గోడలు చూస్తూ అనుకుంది.

ప్రతాప్ వచ్చినట్టున్నాడు. హాల్లోంచి న్నగా మాటలు వినబడుతున్నాయి.

ఇంకో రెండు నిమిషాల్లో ప్రతాప్ ఈ లోకి వస్తాడు. ''అమ్మా..ఎలా ఉన్నావమ్మా?' అని (ఆప్యాయంగా) పలకరిస్తాడు. ''మందు వేసు కున్నావా? అన్నీ సమయానికి అంద న్నా యిగా?'' అని విచారిస్తాడు.

రెండు నిమిషాలు... రెండు నిమిష ంటే ఎక్కువ మాట్లాడడు. తక్కువా మాట్లాడ ు.

అలాగే కోడలు మధ్యాహ్న భోజనం ళ... మళ్ళీ రాత్రి భోజనం సమయంలో పని మనిషితో పాటు వస్తుంది. ''మొహ మాటం లేకుండా ఏం కావాలన్నా అడిగి చేయించుకోండి'' అని పనిమనిషికి అప్పజెప్పి వెళ్ళిపోతుంది.

కోడలి పాత్ర ఆరోజుకి అలా ముగుస్తుంది.

వీళ్ళంతా బచ్చా నటులు. హనుమంతుడి ముందా కుప్పిగంతులు. తనూ నటించింది. ఇంత కంటే గొప్పగా, సినిమా నటులకి ఇచ్చినట్టు లైఫ్ ఎచీవ్‌మెంట్ అవార్డ్స్... ఆస్కార్ అవార్డులు మామూలు మనుషులకి కూడా ఇస్తే తనకి దాదా సాహెబ్ అవార్డ్ రావాల్సిందే. కాదు కాదు ఆస్కార్ అవార్డ్ వస్తుంది. లైఫ్ అచీవ్‌మెంట్ అవార్డ్, సిని మాలోనో... నాటకంలోనో... నటిస్తున్నామన్నది గుర్తు పెట్టుకుని నటించడంలో ఈజీనెస్ ఉంది. కానీ జీవితంలో నటిస్తున్నామన్నది మర్చిపోయి నటించడం చాలా కష్టం. ఏ క్షణాన ముసుగు తొలి గినా జీవితం అస్తవ్యస్తమయిపోతుంది. వకుళ జీవితం లాగా?

**ఎం.నాగలక్ష్మి**

సుమతి కళ్ళల్లో గిర్రున నీళ్ళు తిరిగాయి వకుళ జ్ఞాపకాలతో.

వకుళ జీవితంలో నటించలేకపోయింది. ఘోరంగా ఓడిపోయింది జీవితంలో. ''నువ్వ యినా నాలా కావద్దు సుమతీ'' అని పోయే ముందు హితోపదేశం చేసి మరీపోయింది.

వకుళ వెంకట్రామయ్య అష్ట సంతానంలో పెద్ద పిల్ల. వెంకట్రామయ్య పూజలూ, పునస్కా రాలూ, వ్రతాలూ-పెళ్ళిళ్లూ చేయించి తెచ్చేది పదిమంది నోళ్ళు ఆడడానికి ఏమాత్రం సరిపో యేది కాదు. అలాంటి సమయంలో అదే ఊళ్ళో ఉన్న చిన్న జమీందారు, వరదరాజుగా మారిన వరదయ్య, కబురుపెట్టాడు, వకు ళని పెళ్ళి చేసుకుంటానని. వెంకట్రామయ్య పిల్ల అదృష్టానికి ఉప్పొంగిపోయాడు. వకుళ ఆ ఇంటికి వెళితే ఇంక తనకు మిగతా పిల్లల బరువు బాధ్యతల్లో సహాయం లభిస్తుంది. కుటుంబం అరకడుపులతో మాడే రోజులు ముగుస్తాయి అని సంబరపడ్డాడు.

నలభై ఏళ్ళ వరదరాజుకి మొదటి పెళ్ళాం పోయింది. ''కాదు చంపే శారు. వ్యాధి వచ్చి మంచాన పడితే మందూ మాకూ సరిగా ఇప్పిం చక అపథ్యం చేయించి పరలోకం పంపిం చారు'' అంటారు ఊళ్ళోవాళ్ళు చాటు మాటుగా.

వకుళ రెండో పెళ్ళివాడిని, నలభై ఏళ్ళ వాడిని చేసుకోనని, తనకిష్టం లేదని ఎంత మొత్తుకున్నా ఆఖరికి తలవంచకా తప్పలేదు, తాళి కట్టించుకోకా తప్పలేదు.

పడుచు పెళ్ళాంతో సరసాలు సాగిద్దామను కున్న వరదరాజుకి ఛీత్కారం ఎదురయ్యింది.

చుప్పనాతి అత్తగారు, ఆడపడుచులు, ఆడంగి అచ్చన్న మామగారూ... వకుళ ఆ ఇంట్లో ఇమడ లేకపోయింది.

రెండేళ్ళు నిండకుండానే, జీవితం మీద విర క్తితో బతికుండగానే స్వయంగా తన చేతులతోటే తన శరీరానికి నిప్పంటించుకుంది. ముంజలా మెరుస్తూ అందంగా ఉండే వకుళ నల్లబొగ్గులా మారి చావు బతుకుల మధ్య వేళ్ళాడి ఆఖరికి శాశ్వత నిద్రపోయింది. ఆ పది రోజులూ వకుళ పక్కన సుమతే ఉంది. స్పృహలో ఉన్నప్పుడు

సుమతితో ఎన్నో విషయాలు చెప్పింది వకుళ. ''నటించి... సర్దుకుపోయి బతకడం వలనందు వల్లే..కలవారి ఇంటి కోడలయినా, పుట్టింటికి సహాయం చేయగలిగే స్తోమత ఉన్నా, ఏం చేయలేక పోయాను'' అని బాధపడింది.

వకుళ స్నేహలో ఉన్న అయిదు రోజుల్లో సుమతి 'జీవిత సారం' పూర్తిగా నేర్చుకుంది.

వకుళ పోయాక వరదరాజు ఇంటివాళ్ళు వెంకట్రామయ్య ఇంటి మీదకి వచ్చి నానా మాటలూ అన్నారు. వకుల వాళ్ళు ఇంటి పరువు తీసిందన్నారు. గతిలేని వాళ్ళు కదా అని జాలిపడి, ఓ కుటుంబాన్ని పైకి తీసుకువద్దాం అనుకుంటే వకుళ వాళ్ళ ఇంటికే నిప్పు పెట్టిపోయిందన్నారు. ''ఇంక మా వరదుడికి పిల్లనెవరు ఇస్తారు?'' అని దీర్ఘాలు తీసి ''మీ సుమతినిస్తారా?'' అని ప్రశ్న వేసినట్టు వేసి తమ అభిప్రాయం బయటపెట్టి వెళ్ళిపోయారు.

వెంకట్రామయ్యకి వకుళ వల్ల వాళ్ళకు జరిగిన నష్టం తీర్చాలనిపించిందో లేకపోతే ఏం ఆశించి వకుళ పెళ్ళి ఆ ఇంట్లో చేసాడో అది నెరవేనే లేదు అన్పించిందో సుమతిని మళ్ళీ ఇవ్వడానికి రెడీ అయిపోయాడు. వకుళ తల్లి రాజ్యలక్ష్మి గొల్లుగొల్లున గోల చేసింది. కానీ సుమతే ఆవిడని ఓదార్చి ఒప్పించింది.

సుమతికి అప్పుడు సమంగా పదహారేళ్ళు. వకుళ జీవితం..ఆఖరిరోజుల్లో వకుళ చెప్పిన విషయాలు బాగా ఒంట పట్టించుకుని జీవితం అంటే ఏమిటో క్షుణ్ణంగా అర్థం చేసుకుంది.

పెళ్ళవగానే వరదరాజు మూడో పెళ్ళాం కావడమే తన మహద్భాగ్యం అన్నట్టు అతన్ని మురిపించింది.

వరదరాజు కాదు నువ్వు బురదరాజువి అని ఛీత్కరించలేదు. అతని సమక్షం అసహ్యం కలిగిస్తున్నా, అరవయ్యేళ్ళ మామగారు 'వె[illegible]కవీధి' చుట్టూ తిరుగుతాడని తెల్సినా శృంగార కృష్ణుడు అనలేదు. సమయం, సందర్భం చూసుకుని ఆయన్ని శ్రీరామచంద్రుడని పొగిడేది. అత్తగారు ఒళ్ళు కదల్చకుండా అన్ని పనులూ తనే చేసి ఆకట్టుకుంది. ఆడపడుచులు ''మన ఇంటి పరువు తియ్యడానికే వచ్చింది'' అంటూ అత్తగారి చెవులు కొరుకుతున్నా వినబడనట్టే నటించింది. 'నేను వచ్చి తీసే వరకూ మీరు మీ ఇంటి పరువు ఉంచితే కదా' అని మనస్సులో అనుకుంది.

సుమతి తన పాత్రని బ్రహ్మాండంగా పోషించి అందరికీ ప్రీతిపాత్రురాలయింది. వెంకట్రామయ్య ఇంటికి పళ్ళూ, పూలూ, ధాన్యం, కూరలు ఒకటేమిటి సమస్తం సంతోషంగా చేరవేయసాగాడు వరదరాజు. సుమతి వరదరాజుకి చెప్పి చెల్లెళ్ళనీ, తమ్ముళ్ళనీ అందరినీ మంచి మంచి స్కూళ్ళల్లో చేర్పించింది. అయిదేళ్ళల్లో ముగ్గురి పిల్లల తల్లి అయింది సుమతి. మరో పదేళ్ళల్లో అత్తగారు, మామగారు వరదరాజు అందరూ లైన్‌గా పరలోకానికి వెళ్ళిపోయారు. సుమతి చెల్లెళ్ళిద్దరి పెళ్ళి చేయించింది. తమ్ముళ్ళందరికీ మంచి చదువులు చెప్పించి మంచి ఉద్యోగాల్లో చేరేటట్టు చూసింది. తన కూతుళ్ళిద్దరికీ మంచి సంబంధాలు చేసింది. ఒకళ్ళు యు.కె.లో, ఒకళ్ళు యుఎస్‌లో ఉంటున్నారు. ఆస్తి తరిగినా తను ఒక్కర్తి మనసు చంపుకుని బతికినందుకు మిగతా అందరి జీవితాలు బాగుపడ్డాయని సుమతికి తృప్తిగానే ఉంది. తన భర్తకి చెందాల్సిన ఆస్తి అంతా అత్తగారు తన పుట్టింటి వాళ్ళకోసం తగలేసింది అని సుమతి కోడలు రమకి కినుకే. ఆడపడుచులు ఇద్దరూ హాయిగా ఫారిన్‌లో కులుకుతోంటే ఈవిడ కోసం తాము మాత్రం ఇల్లు కూడా కదలడానికి లేకుండా ఉందే అని రమకి లోపలల్లోపల చిరాకే- అయితే పైకి తేలదు. ప్రతాప్‌కి కూడా ఈ భావన ఉందేమో కానీ ఎప్పుడూ పైకి తెలియబర్చలేదు. ఎంతయినా వాడు తన కొడుకే కదా!

అయిదేళ్ళుగా సుమతి ఆరోగ్యం బాగా క్షీణించింది. సగం రోజులు పక్కమీదే.

''అమ్మగారూ... మాత్రలు వేసుకోండి'' పనిమనిషి మాత్రలు, మంచినీళ్ళ గ్లాసు అందించింది.

సుమతి మౌనంగా మాత్రలు వేసుకుంది.

అత్తగారు, మామగారు, భర్త అంతా పోయాక తనకి ఎక్కువగా నటించాల్సిన అవసరం రాలేదు. వాళ్ళ మరణంతో తన నటజీవితానికి స్వస్తి చెప్పి విముక్తి పొందింది.

కానీ ఈ జీవితం నుంచి విముక్తి ఎప్పుడో?

తన వల్ల సహాయం పొందిన చెల్లెళ్ళూ, తమ్ముళ్ళూ, చుట్టాలు, స్నేహితులూ తనని 'దేవత' అంటూ పొగిడేస్తూ ఉంటారు. అది పైపైకి అనే మాటలు అని సుమతికి తెలుసు. అందులో నిజాయితీ చాలా తక్కువే. ఇంకెప్పుడయినా అవసరం పడ్తే సహాయం చేస్తుంది అన్న ఆలోచనతోనే సుమతిని పొగుడుతూ ఉంటారు.

మనసున్న మనిషి నుంచి మనసులేని నటించే బొమ్మగా మారడంతో తనెంత కోల్పోయిందో ఎవరికి తెలుసు? ''సిరుల మధ్య మెట్టినా వాటిని నేను అనుభవించలేకపోయాను, మీకూ సహాయం చేయలేకపోయాను'' వకుళ ఇంకా అంటున్నట్టే ఉంది.

పాత జీవితం, పాత జ్ఞాపకాలు తవ్వుకుంటూ సుమతి నిద్రపట్టక మంచం మీద అటూ ఇటూ దొర్లుతోంది. చటుక్కున కిటికీలోంచి బయటికి దృష్టి సారించిన సుమతి ఆకాశం మీద తొలి వెలుగు పలచగా పరుచుకోవడం చూసి ఉలిక్కిపడింది. మెల్లగా ఓ గంటయినా నిద్రపోవాలని కళ్ళు మూసుకున్న సుమతి మరి కళ్ళు తెరవలేదు.

తెల్లవారేటప్పటికి సుమతి బతుకు తెల్లారిపోయిందని కాఫీ పట్టుకు వచ్చిన పనిమనిషి గమనించింది. కొద్దిసేపట్లో ఇల్లంతా చుట్టాలతో, స్నేహితులతో నిండిపోయింది.

రమ గొల్లుగొల్లున ఏడుస్తూ అత్తగారి గుణగణాలు ఏకరువు పెడుతోంది...కాదు కీర్తిస్తోంది, మధ్య మధ్య ఏడుపుని ఆపుకుంటూ.

ఈ జగన్నాటక రంగం మీంచి ఓ పాత్ర నిష్క్రమించింది. ఇంకో పాత్ర తన పాత్రని సమర్థవంతంగా పోషిస్తోంది.

## గ్రేసీ సింగ్ లక్

'లగాన్' సూపర్ హిట్‌తో గ్రేసీ సింగ్ పంట పండినట్టయింది. కేవలం బాలీవుడ్‌లోనే కాక టాలీవుడ్ దృష్టి కూడా ఆమెపై పడింది. ఫలితంగా అక్కినేని నాగార్జున సరసన చాన్స్ కొట్టేసింది. కొత్త హీరోయిన్స్‌కి ఎంత గిరాకీ వుందో మనకి తెల్సిందే! సంతోషం! అయితే ఒకప్పటి రమ్యకృష్ణ, రంభ, రోజా, సిమ్రాన్, సౌందర్య... ఇక వీరి పని అవుట్ అన్నట్టేనా?

-రాధ

